# జోస్యము

పై. రా. శాస్త్రిగారు

వేంకటాద్రినాయుడు తనప్రభువు సైన్యమందు సామాన్యసైనికుఁడుగా జేరి క్రమముగా రాజునాంతరంగిక భృత్యులలో నొకఁడయ్యెను. చివరకు సైన్యాధిపత్యమీతనితలపై బడెను. నాయుఁడు రాజనీతియందు విభీషణునికి సోదరుఁడు. మీర్జాఫరునకుఁ బెద్దన్న. ఈతనితృష్ణకు మేర లేదు. పాషాణహృదయుఁడు. శత్రుకోటికి సాయమిచ్చి నిజస్వామిని రాజ్యచ్యుతుని గావించినసరుఁడీతఁడు. తుదకు తానే రాజయ్యెను. తన్నెదుర్కొన్నవారిని కఠినముగా దండించెను. పైకివచ్చి మేకయ్యెను. నాయునికి సర్వసంపదలు సమకూరినవి. ఏకపుత్రికనుంగని పుత్రసంతతి నీయకయే నాయుని యర్ధాంగి నూరేండ్లు నిండించుకొనియెను. నాయుని కొక్కటియే విచారము. తమవెనుక నీరాజ్యము పాలించువారెవ్వరు ?

మోహిని జగదేకమోహిని. సుగుణరాసి. నాయునికడుపున నిట్టి నారీమణియెటులసంభవించెనా యను సందియము ఆత్మీయులలోనే తీరదయ్యె. మోహినింగని చకితుఁడుగాని మానవుఁడుండఁడు. ఆమె పొందుగోరిన ఇల్లాదారులు, జిల్లాదారులు వేలువేలుగలరు. కాని నాయుని చూపు వేరు. తనకన్న మిన్నయగు రారాజును తన తనయ పెండ్లాడవలెనని నాయునితలంపు. తండ్రియూహ మోహిని లెస్సగా గ్రహించినది. తండ్రియందు ప్రేమకన్న భయమునెందు. తండ్రి కెదురాడుశక్తి తనయకు సున్న. నాయుని ఆంతరంగిక సైన్యాధిపతియగు సింహాద్రి నాయునియందు మోహిని మనస్సు లగ్నమైనది. సింహాద్రి కీసంగతి తెలియకపోలేదు.

తన దినచర్యనంతయు ఆస్థానపండితుఁడును ఆగతానాగతవేదియు, ఉపాసనాతత్పరుండును పరమలౌకికుండునగు శంకరభట్టు సలహాపైననే జరుపుచుండు పరిపాటి నాయునికిఁగలదు. భట్టు జోస్యమునందు నాయునికిగల నమ్మిక మపారము. ఇంత వరకు భట్టుజోస్యమునం దొకటియు పొల్లుపోలేదు. మోహినిఆశలకు శంకరభట్టు పట్టుగొమ్మ యయ్యెను. తన దాసిమూలమున భట్టునకంతయు మోహిని నివేదింప భట్టు అభయహస్తమొసంగె.

నాయుని రాజ్యమునందు శాంతి, కోటలో శాంతి, మనమునందు మాత్ర మది కొరవడెను. మోహినికి కన్యచెరవదిలియుండ లేదు. తనయ మనస్సెయదృష్టవంతునియందు లగ్నమయ్యెనో ప్రశ్నింప

నాయునిపద్ధతికి వ్యతిరేకము. వరునికొరకు నాయుఁడు దేశదేశములుగాలించి వెదకించెను గాని తనమనసునకు నచ్చినవాఁడొకఁడును తగిలియుండలేదు. చివరకు భట్టు నలహా శరణ్యమయ్యెను. నాయుఁడు భట్టుని రావించి సంగతులన్నియు విన్నవింప వారముదినములు గడువిమ్మని ప్రార్థించెను. నిర్ణీతదిన ముదయముననే భట్టు కోటలో బ్రత్యక్షమయ్యెను. నాయుఁడు బ్రశ్నింప 'ప్రభూ నిన్నరాత్రి అంబనారాధింప ప్రసన్నమైన'దనెను. ఏమి సెలవిచ్చినదని యాతురతో ననియెను రాజు. 'నీప్రభువు మిగుల చింతాక్రాంతుఁడై యున్నాఁడు. మోహిని మిగుల అదృష్టవంతురాలు ఆమె సింహాద్రి నాయుని పరిణయమైనవెంటనే ఆమె కొకయమూల్యమణి దొరకును. ఆమణిని శిరమునధరించి సామ్రాజ్యమేలును. నాయుని వంశ మక్షయమగుననుచు నంతర్ధానమైన'దనెను. భట్టు భట్టుప్రస్తావన పూర్తికాకమునుపే నాయునిముఖము రక్తపూరితమయ్యె. నోటమాటరాదయ్యె. మితిలేని కోపమువచ్చెను. ఇదియంతయు సింహాద్రి మేలుకొరకు భట్టు పన్నినపన్నుగడయని లో ననుమానించెను. 'ఛీ! యెంతనీచపు కృత్యము. నాసరదారులలో నొకఁడగు నాతనికా!! నేనమ్మజాల! అంబనోటినుండి యిట్టిమాటలు రాజాలవు' అని గర్జించెను. తనకేమి కీడుమూడునోయనిభట్టు. ఏదియో మిషపై వీధిలోనికిబోయెను. రాజు ఆలోచనానిమగ్నుఁడయ్యెను. ఇంతవరకు భట్టు అనృతమాడుటకు కారణమేదియు గన్పట్టదు. 'నాతనయకు రారాజు పొందుగూర్పవలెనని తలపోయుచుంటిగదా! అంబ ఏమనెను. సామ్రాజ్యమేలుననెను. నాతనయ రారాజును జేపట్టక సామ్రాజ్యమెట్లేలు' ననుచు రాజుతనలో తలపోయుచుండెను. చివరకు భట్టువాక్యములందు గురితగిలెను. వెంటనే నాయుఁడు అంతఃపురమునకుఁబోయి మోహినిని బిలచి తనమనోనిశ్చయమామెకుఁదెల్పెను. ఆమె ముఖమునం దాశ్చర్యము పొడమెను. ఆమె మహారాణికపోవుటచే తన యధికారమునకు లొంగిపోయెనని రాజు సంతసించెను. రోగిక్షీరము లభిలషించెను. వైద్యులుపాలు పురమాయించిరి. ఇంక చింతయేల! కొలదిదినములలో మోహినీస్వయంవర మయ్యెను.

వారములు నెలలు గడచెను. పరిణయమై సంవత్సరమగుచున్నది. మోహిని కెట్టి మణియు లభించియుండలేదు. రాణియగుట కల్ల! అంబవాక్కులలో నొకటియు ఫలింపలేదు. నాయునిమనమున పరితాపము మెండయ్యె, భట్టునిరావించి నాయుఁడు పరుషవాక్యములాడెను. 'స్వామీ నాజోస్య మిదివరలో సూటితప్పలేదే! జగదంబ నన్ను వంచనచేయునా! రేపటివరకు గడువిడ' నుచు భట్టు తిరోహితుఁడయ్యెను. మరునాఁడు భట్టు నాయునియెదుట ప్రత్యక్షమై రాజా అంబవాక్కునకు వ్యాఘాతము గల్గునే! ఆమెవచించినదెల్ల జరిగిపోయినది. నీకొమరితకు మణి దొరకినది. తన్మణిని


464

శిరమున ధరించినది. సామ్రాజ్యము నేలుచున్నది. నీవంశ మాచంద్రార్కముగ నుండు పరిస్థితు లేర్పడిన'వనెను, 'నీవబద్ధ మాడుచున్నా'వని రాజనెను. 'రాజా శాంతింపుము! శాంతింపుము!! భారతనారీమణి కనుకూలుఁడగు భర్తదక్క వేరొక యమూల్యమణి గలదె! తన్మణి నాదలధరించి నీయనుంగుతనయ ప్రేమసామ్రాజ్యము నేలుచున్నద'ని భట్టువాక్యము పూర్తి సేయకమున్నే అంతఃపుర పరిసరములనుండి నృత్యవాద్య విశేషములు వినవచ్చె. 'రాజా నీవంశ మక్షయమయ్యె! నీముద్దులమనుమని కండ్లారఁ జూచిరమ్మ'నుచు భట్టు మెల్లగా జారెను.

# మందుఁడు

శా. ఎన్నో బాధలు బొందుచుండుమని న న్నీభూమి వర్జించి నా
పున్నెంపుంసతి అగ్బురేగె దివికిన్ బూర్ణేందు బింబంబు వా
ర్థిన్నిద్రింపఁగఁబోయిన; ట్లిఁక మహాంధీభూత మాలిన్యసం
ఛన్నాస్మన్నిపిద్ధజీవన మభాసంబెన్నినా ఖ్లుండినన్.

ఉ. ఎందఱో పోవుచుండి రిది యేమిటి యేమిటి పుట్టియాగతిన్
మ్రందుచున్నదో తెలియరాదుగదా దివి యేమి యేద్పుచే
మందుఁడనైన నాపసికిమాలిన బుద్ధికిఁ దోఁచకున్న దీ
చందమెఱుంగువారు నిజజన్మతరింప వచింపఁ జెల్లదే.

(దృశ్యము)

ఉ. ఏమిటిచిమ్మచీఁకటదియేమిటివెల్గు వియద్ధునీజల
శ్యామలమైన మబ్బు తెరచాటున మింటి బయళ్లమధ్య సౌ
దామినులన్ బ్రదీప్తమగు ధామములన్ విహరించు నాజన
స్తోమములేమిటో అవియె సుమ్ము యదార్థ జగమ్ము జీవికిన్.

ఉమర్ అలీషా.